నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం 25 నవంబర్ 2025 7
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు

# ప్రభుత్వం కృషి



**- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**- గ్రామీణ ఆరోగ్య సేవల బలోపేతానికి కీలక అడుగు..**

**- కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన పోచారం, ఎంపీ సురేష్ షెట్కర్**

**సూర్య నసురుల్లాబాద్**

గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలను సాధారణ ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మరొక సంబంక్షణం చరిత్రలో చేరింది. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో 1.43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ఆధునిక సదుపాయాలతో కూడిన కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం ప్రజలకు అందు బాటులోకి వచ్చింది.ఎంపీ సురేష్ శెట్కార్, జిల్లా కలెక్ట ర్ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన, ప్రభావవంత మైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందన్నారు.గ్రామీణ వైద్య రంగంలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ అత్యవసర పరిస్థితు లకు స్పందించే సామర్థ్యంతో పాటు, గ్రామీణ మహిళల కోసం సురక్షిత ప్రసూతి సేవలు, సాధారణ చికిత్సలు, ఆధునిక ప్రయోగశాల పరీక్షలు డాక్టర్ల నిరంతర లభ్యత వంటి పలు సేవలను అందించ నుంది. సమీప పట్టణాలకు



ఆధారపడాల్సిన పరిస్థితి నుంచి బయటపడటంతో స్థానిక ప్రజలు ఈ కేంద్రంతో ఎంతో ఊరట పొందనున్నారని పోచారం పేర్కొన్నారు. ప్రభుత్వం ఆరోగ్యరంగానికి విస్తృతమైన బడ్జెట్ కేటాయింపు చేస్తున్నదని, గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రుల విస్త రణ, డాక్టర్లు, సిబ్బంది నియామకాలు, అత్యవ సర సేవల విస్తరణ వంటి పలు కార్యక్రమాలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు.ఈ కొత్త ఆరోగ్య కేంద్రం ద్వారా స్థానికులకు నాణ్యమైన చికిత్స మరింత చేరువ కానుం ది అని పోచారం పేర్కొన్నా రు.కార్యక్రమంలో అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహ సీల్దార్ సువర్ణ, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు

# వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

**- జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**- పాల్గొన్న కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ ప్రదర్శనను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి సైన్స్ ఫేర్ లో విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. సుస్థిర అభివృద్ధి, లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహారం తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ (మిగతా 2లో)

మహిళల ఆర్థిక ఉన్నతితో

# రాష్ట్ర ప్రగతి సాధ్యం

**- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య దోమకొండ/ కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో "మహిళా ఉన్నతి □ తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , మహిళలకు చీరలు అందజేస్తూ మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు.మహిళ శక్తి తెలంగాణ శక్తిఅభివృద్ధి యాత్రలో మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. అని ప్రభుత్వ సలహాదారులు అన్నారు. ఈ కార్యక్రమానికి దోమకొండ మండల కేంద్రంలోని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు దోమకొండ మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

భర్తపై డీజిల్ పోసి

# చంపిన ఇద్దరు భార్యలు

**సూర్య భీమ్‌గల్**



క్షణిక ఆవేశం మనసుల్ని రాక్షసులుగా మారుస్తోంది. కట్టుకున్న భర్తను ఇద్దరు భార్యలు డీజిల్ పోసి నిప్పటించారు. ఈ సంఘటనలో భర్త అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఎస్సై సందీప్, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమ్ నగర్ (దేవక్కపేట్) గ్రామానికి చెందిన మాలవత్ మోహన్ (39)కు ఇద్దరు భార్యలు, ఐదుగురు కుమార్తెలు. మృతుడు మొదటి భార్య సంగీతది మానాల, రెండోభార్య కవితది తాళ్లపల్లి గ్రామం. మొదటి భార్యకు ముగ్గురు,రెండో భార్యకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కాగా మృతుడు ఇంటి వద్ద వ్యవసాయం పనులు చేసుకుంటేనే, వివాహాలకు, శభకార్యాలకు బ్యాండ్ కొట్టెందుకు తాత్కాలికంగా వెలుతాడు. మృతుడు మోహన్ కు ఇద్దరు భార్యలకు తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో సోమవారం సైతం భర్త, ఇరువురు భార్యలతో గొడవ జరిగినట్టు సమాచారం. గొడవ లో అవేశానికి గురైన ఇద్దరు భార్యలు కుర్చీలో కూర్చుని ఉన్న భర్త మోహన్ పై డీజిల్ చల్లి నిప్పంటించారు. మంటలు ఒక్కసారి వ్యాపించి మోహన్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన గ్రామంలో వ్యాపించడంతో ఒక్కసారి గా ప్రజలు ఆందోళనకు లోనయ్యారు. మృతుని సోదరుడు మాలవత్ రవి పిర్యాదు మేరకు సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సై సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. భర్తను దారుణంగా హత్య చేసిన భార్యలు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. తండ్రిహత్యకు గురికావడం,తల్లులు ఇద్దరు జైలుకు వెళ్లడంతో ఐదుగురు ఆడపిల్లలు అనాథలుగా మారారు. ఈ సంఘటన మండలంలో తీవ్ర కలకలం లేపింది.



విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాలకు

# కోటి ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈ సంవత్సరం జరిగిన రెండు దుర్ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందజేశారు. విధి నిర్వహణలో మార్చి నెలలో గాంధారి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ రాత్రి విధుల్లో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినాడు అదే విధంగా ఏప్రిల్ నెలలో పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కె. భూచ్చయ్య చారి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ సాలరీ ప్యాకేజ్ స్కీమ్ కింద ప్రతి కుటుంబానికి 1 కోటి చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను జిల్లా ఎస్పీ . రాజేష్ చంద్ర ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వారి బృందంతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తమ శాలరీ ఖాతాలను పోలీస్ సాలరీ ప్యాకేజ్‌లోకి మార్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అనుకోని ఘటనల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించేందుకు ఈ ప్యాకేజీ ఎంతగానో సహాయపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఇన్సూరెన్స్ రూపంలో లభించే మొత్తాన్ని (మిగతా 2లో)

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

(మొదటి పేజి తరువాయి)

ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్ లను విరివిరిగా నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉంటూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ దిశగా విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి సేవలు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పుతోందని అన్నారు. కాగా, గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యేలా కృషి చేయాలని అన్నారు.



ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. అయితే ప్రైవేట్ పాఠశాలల నుండి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణతో పాటు, ఈ ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులకు కూడా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కు ఎంపికైన 119 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రూపంలో రూ. పది వేలు చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు, ఇంటర్నెట్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. భగవద్గీత గ్రంథాన్ని మూడు నెలల వ్యవధిలో ఉర్దూలో అనువదించిన బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి ఫాతిమాను ప్రభుత్వ సలహాదా రు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఈఓ అశోక్, సైన్స్ ఫేర్ అధికారి గంగా కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పంచాయితీ ఎన్నికల సందడి

**సూర్య బాన్సువాడ.**

బాన్సువాడ మండల పరిధిలో గ్రామీణ ప్రాంతాలు ఎన్నికల హోరుతో సందడి చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్న నేప థ్యంలో పంచాయితీరాజ్ విభాగం రిజర్వేషన్ల ప్రక్రియ ను పూర్తిచేసింది. గతంలో 45 శాతం ఉన్న బీసీ కోటాను ఈసారి 22.3 శాతానికి తగ్గించడంతో, మొత్తం 19.7 శాతం సీట్లు జనరల్ కేటగిరీకి బదిలీ అయ్యాయి .ఈ మార్పులు పల్లె రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారితీశాయి. మండలంలోని దేశాయిపేట్ గ్రామ పంచాయితీకి ఈసారి జనరల్ మహిళా కేటగిరీగా ప్రకటించడంతో గ్రామంలో రాజకీయ వేడి పీక్స్‌కు చేరుకుంది. అభ్యర్థులు, వారి అనుచరులు, గ్రామస్తులఅందరూ కలిసి ఎన్నికల వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చారు. భోనేకర్ కుటుంబం మళ్లీ రంగంలోకి..మాజీ ఎంపీపీ భోనేకర్ ప్రకాశ్ సతీమణి మాజీ సర్పంచ్ భోనేకర్ జ్యోతి మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు.తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, గ్రామ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,మహిళల శ్రేయస్సు కోసం చేసిన కృషిని జ్యోతి ప్రజల ముందు ప్రస్తావిస్తూ సర్పంచ్ పీఠాన్ని అధిరోహించాలని తాతహలాడు తున్నారు.జ్యోతి రాజకీయాల్లో కొత్త ముఖంకాదు. పలు సంవత్సరాలుగా ఆమె గ్రామ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో గ్రామంలో మంచి ప్రభావం, సాన్నిహిత్యం కలిగిన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.గతంలో పలు పార్టీలలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం ఆమెకు ఉంది. గ్రామ మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలతో కలిసి




మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు జ్యోతికి గ్రామంలో ప్రత్యేక గుర్తిం పును తీసుకొచ్చాయి. ఎన్నికల వేడి పీక్‌కి...జనరల్ మహిళా రిజర్వేషన్ ప్రకటించగానే గ్రామంలో మద్దతు సమీకరణలు కదలిక చెందాయి.వర్గాలు సమావేశాలు,వ్యూహ రచనలు,ఇళ్ల ఇళ్లకు చేరుకునే ప్రచారం,ఇప్పటికే ఎన్నికల పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలో యువత, మహిళలు, వృద్ధులు ఎన్నికల చర్చల్లో పాల్గొంటూ రాజకీయ ఉత్సాహాన్ని పెంచుతున్నారు. తెలంగాణ పల్లెల్లో పంచాయితీ ఎన్నికలకు తిరిగి ఉత్సాహం వెల్లివిరుస్తున్న తరు ణంలో, దేశాయిపేట్ పంచాయితీలో పోటీ మరింత హోరా హోరీగా జరిగే అవకాశముంది.

# మహిళల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. సోమవారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సమైక్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**సూర్య రాజంపేట**



రాజంపేట్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ క్యాంటీన్, హౌసింగ్, మహిళా శక్తి బృందాల అభివృద్ధి వంటి పథకాలను వివరించారు. మహిళా స్వయం సహాయ సంఘాల కోసం పెట్రోల్ బంక్ స్థాపనకు భూమి గుర్తించగా, గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక భవనం త్వరలో నిర్మిస్తామని తెలిపారు

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాలకు కోటి ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ

(మొదటి పేజి తరువాయి)

పిల్లల భవిష్యత్తు విద్యా అవసరాలు కుటుంబ అవసరాల కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవచేసిన కానిస్టేబుల్లు స్వర్గీయ రవికుమార్, భూచ్చయ్య చారి సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రత కోసం వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేవలం రెండు నెలల్లోనే స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్య ని డిపిఓలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. అలాగే, స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్య, బుచ్చయ్య చారి భార్య రుక్మిణి ఎస్బిఐ బ్యాంక్ ద్వారా తమ కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయానికి జిల్లా ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి , ఎస్బిఐ బ్యాంకు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కే. లింగనాయక్ , సూపరింటెండెంట్ ఎస్.కే. జమీల్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూధన్, జూనియర్ అసిస్టెంట్ అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



"మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐ.కే.పీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న తీరును తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి పారదర్శకంగా, సజావుగా జరగాలని అన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తెలంగాణ సంప్రదాయాన్ని అనుసరిస్తూ గౌరవప్రదమైన రీతిలో ప్రభుత్వం తరపున మహిళలకు చీరను అందించాలని సూచించారు. ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా, అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను వేగంగా చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దత్తాద్రి, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

# ప్రమాదవశాత్తు బస్సు నుండి జారిపడి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**




ప్రమాదవశాత్తు బస్సు నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని జంగంపల్లి శివారులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన స్వామి(42) వ్యక్తిగత పనులపై తన భార్య మమతతో కలిసి హైదరాబాదు వెళ్లి తిరిగి అదిలాబాదుకు బస్సులో వెళుతుండగా స్వామికి ఒక్కసారిగా వాంతులు రావడంతో డ్రైవర్ వద్దకు వెళ్లి బస్సును పక్కకు ఆపుకోవాలని సూచించాగా, డ్రైవర్ మాత్రం బస్సును ఆపకుండా డోర్ ఓపెన్ చేశాడు. వాంతులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కింద పడడంతో బస్సు వెనకాల టైరు అతనిపై నుండి వెళ్లడంతో స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

హెచ్పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 31వ తేదీలోపు ఈ కేవైసీ చేయించుకోవాలని, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది శరత్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తమ కనెక్షన్ కు ఆధార్ తో ఈ కేవైసీ చేయించుకోవాలని, లేనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ వర్తించదని, ఇప్పటివరకు ఈ కేవైసీ చేయించుకొని గ్యాస్ వినియోగదారులు ఈనెల 31వ తేదీ లోపు ఖచ్చితంగా చేయించుకోవాలని వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలి

**- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్ - జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా**

**సూర్య ఇందూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు, అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలతోపాటు అనేక వాగ్దానాలు ప్రకటించి అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ రెండేళ్లయిన ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, నిర్మాణంలో వున్న వాటి బిల్లులను సకాలంలో అందించాలన్నారు. వికలాంగుల పెన్షన్ 6 వేలకు, వృద్ధాప్య, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులందరికి జీవన భృతి 4 వేలకు పెంచాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. మహిళలకు నెలకు ఇస్తానన్న 2,500 రూ ల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఆటో, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12వేలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తడిసిన వరి, మొక్కజొన్న, పత్తి, సోయతోపాటు అన్ని పంటలను కొనుగోలు చేయాలన్నారు. వరి పంటకు బోనస్ ను వెంటనే ఇవ్వాలన్నారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి, వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు నెలకు 3 వేలివ్వాలన్నారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అమెరికా నుంచి పత్తి దిగుమతులను వెంటనే నిలిపివేయాలన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, నిజామాబాద్, బోధన్ డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, బి.కిషన్ వివిధ సంఘాల నాయకులు సాయరెడ్డి, నాగమణి, సాయిబాబా, కిరణ్, రెహానా, అమూల్య, చరణ్, గంగాధర్, రమేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లపై అవగాహన

**సూర్య- ఐక్కనూర్**



కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పురుషులకు నిర్వహించే వేసెక్టమీ ఆపరేషన్ పై సోమవారం మండల వైద్యాధికారి దివ్య ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల వల్ల ఆడవారికి భవిష్యత్తులో వివిధ రకాల వ్యాధులు వస్తాయని, పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు తలెత్తయని అవగాహన కల్పించారు.వేసెక్టమీ ఆపరేషన్ ద్వారా ఎలాంటి సర్జరీలు లేకుండా సురక్షితమైన పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అవగాహన సదస్సులు వచ్చే నెల నాలుగో తేదీ వరకు అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్య సిబ్బంది చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## నీలా సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా సొసైటీ చైర్మన్ గా ఇమ్రాన్ బేగ్ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం సొసైటీ కార్యదర్శి రాందాస్ చేతుల మీదుగా పత్రాన్ని అందుకొని సొసైటీ పాలకవర్గ సభ్యులతో కలిసి బాధ్యతలను స్వీకరించారు. గత సెప్టెంబర్ నెలలో వీరి పదవి కాలం ముగిసి పోవడంతో సొసైటీ పాలకవర్గాన్ని ఎన్నుకోకపోవడం తో, తాత్కాలికంగా అధికారితో సొసైటీ కొనసాగించారు. నీలా సొసైటీ చైర్మన్ హైకోర్టులో పిటిషన్ వేయడంతో తిరిగి వారిని కొనసాగించాలని ఉత్తర్వులు రావడంతో చైర్మన్ బాధ్యతలను స్వీకరించినట్లు ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సలీం బిగ్ ఆఫీస్, లాయక్ అలీ ఖాన్, కార్యదర్శి రాందాసు, మాజీ సర్పంచ్ వికార్ పాషా, నాయకులు రఫిక్, అసద్ బేగ్, మోసిన్, ముఖిద్, ఫయాజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ చీరలు అందరికీ పంపిణీ చేయాలి

**సూర్య- నవీపేట్**



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను ప్రతి మహిళకు అందే విధంగా చూడాలని జిల్లా జాగృతి అధికార ప్రతినిధి సంజీవ్ సోమవారం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను కేవలం డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే ఇవ్వడం అన్యాయమని డ్వాక్రా సంఘాల నుండి రిటైర్డ్ అయిన మహిళలు, మహిళ సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలకు చీరలను పంపిణీ చేయకపోవడం మహిళల భావాలను కించపరచడమే అవుతుందని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభు త్వం బతుకమ్మ చీరలను సంఘాల్లో ఉన్న లేకపోయినా 18 సంవత్స రాలు నిండిన అందరికీ పంచడం ద్వారా మహిళలకు గౌరవం ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంఘాలలో సభ్యత్వం లేని మహిళలను పక్కన పెట్టడం వల్ల వేలాది మంది మహిళలు నిరాశ చెందు తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ చీరల పంపిణీ విషయంలో పునరా లోచించి డ్వాక్రా సంఘాల్లో లేని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయ కబడ్డీ జట్టులో చోటు దక్కిన నిజామాబాద్ జిల్లా క్రీడాకారిని గౌతమి

**సూర్య ఇందూర్**



సబ్ జూనియర్ బాలికల విభాగంలో జాతీయ స్థాయిలో స్థానం సంపాదించిన నిజాంబాద్ జిల్లాకు చెందిన ఎం గౌతమి, సెప్టెంబర్ నెలలో నిజాంబాద్ జిల్లా ముప్కాల్ లో జరిగిన పోటీలో చక్కని ప్రతిభ కనబరిచి ప్రాబబుల్ లో చోటు సంపాదించి హైదరాబాదులో గత పది రోజుల నుండి జరిగిన శిక్షణ శిబిరంలో ఈరోజు ఫైనల్ సెలక్షన్స్ లో చక్కని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో స్థానం సంపాదించినట్లు, ఈనెల 27 నుండి 30 తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ కబడ్డీ క్రీడలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని ,నిజాంబాద్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏ. లింగయ్య, గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో స్థానం సంపాదించినందుకు నిజాంబాద్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గం సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**సూర్య పెద్ద కొడప్గల్**



కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ లో వద్ద కుప్ప వల్ల మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శేఖాపూర్ గ్రామానికి చెందిన సల్మాన్ (28) శేఖాపూర్ నుంచి పెద్ద కొడప్గల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జగన్నాథ్ పల్లి శివారులో జాతీయ ప్రధాన 161 రహదారిపై వద్ద కుప్ప వల్ల ప్రమాదానికి గురయ్యారు. వెంటనే స్థానికులు గమనించి అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా 108 లో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయం 24 వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**- ఈ మంగళవారం రోజున మహా అన్న ప్రసాద కార్యక్రమం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో ఈ మంగళవారం రోజున 24 వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ సేవకులు డాక్టర్ బాలు మాట్లాడుతూ 24 వ వార్షికోత్సవం సందర్భంగా ఐశ్వర్యం,ఆరోగ్యం, వివాహం,సంతాన ప్రాప్తి,వ్యాపార అభివృద్ధించడం కొరకు శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయంలో పూజా కార్యక్రమాలను ఉదయం 10: 30 ల నుండి నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అన్నారు. మూడు వేల మందికి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరించిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివచ్చి శ్రీ పరంజ్యోతి అనుగ్రహం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి,ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్, డాక్టర్ బాలు,అధ్యాపకులు నవీన్, గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 116 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డీఆర్డీఓ సాయా గౌడ్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు 4.6 లక్షల చేప పిల్లలు విడుదల

**సూర్య బోధన్**



సాలూర మండలంలో మత్స్యకారుల అభివృద్ధి లక్ష్యంగా మత్స్య శాఖ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఎంఆర్వో చైర్మన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మొత్తం 4,60,000 చేప పిల్లలను పంపిణీ చేశారు. వీటిలో రవాట, బొచ్చ బంగారు తీగ అనే మూడు రకాల పిల్లలు ఉన్నాయి. సాలూరు, కామక చెరువులతో పాటు ఇతర విడుదల చేశారు. ముఖ్యంగా సాలూరులోని 9 చెరువులకు 2,82,000 చేప పిల్లలను వదిలారు.ఈ పంపిణీ ద్వారా బలం చేకూరుతుందని అధికారులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా గ్రామంలో మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు తెలిపారు. సోమవారం నీళ్ల గ్రామంలో మూడో విడుదల భాగంగా మంజూరైనటువంటి ఇండ్ల నిర్మాణం కోసం పలువురు లబ్దిదారులు భూమి పూజ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, పేదలకు గృహాలను అందించేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగా కృష్ణ, సాయిలు, గంగ కిషన్, సద్దాం, మునీర్, అలీముద్దీన్, ముజ్జు లబ్దిదారు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు ప్రభుత్వం ఇవ్వవలసిన 450 వెంటనే మంజూరు చేయాలి

**- జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య**

**సూర్య ఇందూర్**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆకుల పాపయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు పి సుదర్శన్ రెడ్డి గకి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గార్లకు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని 23 -11 -2025 న వినతి పత్రాలు ఇచ్చామని వారు అన్నారు. దేశంలో ఈనాటికీ విత్తన చట్టం లేదని కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకురావాలని దేశంలో ప్రైవేట్ విత్తనాల కంపెనీలవే పెత్తనం కొనసాగుతుందని నేటికీ 90% విత్తనాలు బహుళ జాతి కంపెనీలు కార్పొరేట్ కంపెనీల విత్తనాలు సప్లై చేస్తున్నా యని వారన్నారు. అవి నాసిరకం కల్తీ విత్తనాల మూలంగా రైతులు నిండా మునుగుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల ద్వారానే రైతులకు సర్టిఫైడ్ విత్తనాలను అందించాలని వారు అన్నారు.తెలంగాణ సంస్థకు ప్రభుత్వం ఇవ్వవలసిన 450 కోట్ల బాకీ రూపాయలు ఇవ్వనందున ప్రతినెల ఆ సంస్థ




మూడు కోట్ల రూపాయల వడ్డీలు కట్టవలసి వస్తుందని వారన్నారు. ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వమే తెరిపించి నడిపించాలని దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని వారు అన్నారు. దేశంలో బెల్లానికి మంచి డిమాండ్ ఉన్నందున దానిపై జిఎస్టి కూడా లేనందున ఫ్యాక్టరీని నడిపినట్లు అయితే బాగుంటుందని వారన్నారు. రైతులంతా చెరుకు పండించేందుకు సిద్ధంగా ఉన్నారని అందుకు ఈ ఫ్యాక్టరీ నడిపించినట్లయితే అటు రైతులకు ,కూలీలకు 20,000 మందికి ఉపాధి దొరుకుతుందని వారు తెలిపారు సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ వెంటనే తెరువలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిజామాబాద్ నగరంలో పూలంగ్ వాగు మాసాని నుంచి మాణిక్ బండారు వరకు 8 కిలోమీటర్ల వాగును ప్రక్షాళన చేయటానికి గాను దాని అభివృద్ధికి పూలాంగ్ వాగు సుందరీకరణకు 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే పూలాంగు వాగు కబ్జాకు గురి అవుతున్నందున కబ్జాదారులపై చర్యలు తీసుకొని వాగు అభివృద్ధికి నగర అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని దానిపై రెండు మూడు చోట్ల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారన్నారు తెలంగాణ యూనివర్సిటీలో జరుగు తున్న అవకతవకలపై ప్రభుత్వము స్పందించి వాటిపై తగిన విచారణ జరిపి వాటిని పరిష్కరించాలని వారకోరారు దీనితోపాటు వ్యవసాయ కళాశాల మంజూరు అయినందున దానికి తగిన నిధులు కేటాయించడం లేదని తగిన నిధులు కేటాయించి దాని అభివృద్ధికి కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ప్రెస్ మీట్ లో అఖిలభారత రైతుకులి సంఘం ఏఐకెఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, పార్టీ జిల్లా డివిజన్ నాయకులు నీలం సాయిబాబా, శివకుమార్, ఐఎఫ్టియు నాయకులు డి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి ఇన్స్ స్పైర్, సైన్స్ ఫెయిర్ 2025

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా స్థాయి ఇన్స్ స్పైర్, సైన్స్ ఫెయిర్ 2025 సంవత్సరంగాను బోధన్ లోని విజయ మేరీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా జరిగింది. ఇందులో పలు పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞాన పరమైన ఆలోచనలను పెంపొందించడం లో కీలక పాత్ర పోషించింది బోధన్ విజయమేరీ హైస్కూల్లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణకు ఎన్సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అతిథులు విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ను తిలకించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జరిగిన సైన్స్



ఫెయిర్లో ప్రదర్శనలోనున్న ప్రభుత్వ పాఠశాలలు 102 స్కూల్స్ పాల్గొన్నాయంటే, ప్రైవేట్ పాఠశా లలు కేవలం 17 మాత్రమే ప్రోత్సహించాయి. ఈ నేపథ్యంలో, కలెక్టర్ మున్ముందు ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎక్కువ భాగస్వామ్యం ఉండా లని అభిప్రాయపడ్డారు. విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన పెరిగేందుకు వీలు కల్పించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి జిల్లా స్థాయి ఇన్స్ ఫెయిర్, సైన్స్ ఫెయిర్లో పాల్గొన్న విద్యార్థులను అభినం దించారు. విద్యార్థులు ప్రయోగించిన వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు. ప్రైవేట్ స్కూల్స్ ఇకపై ఎక్కువగా పాల్గొనాలని సూచించారు, సోలార్పై మరింత అవగాహన అవసరం అని చెప్పారు ప్రజలు సోలార్ గూర్చి దృష్టి సారించాలన్నారు కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాధికారి అశోక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి గంగ కిషన్, ఎం ఈ ఓ నాగయ్య, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రయివేటు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

**సూర్యభీమ్గల్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ద్వారా గూడు లేనీ పేదలకు సొంతింటి కల సాధ్యమైం దని, నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేస్తోందని కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య అన్నారు.సోమవారం భీమ్గల్ మండలంలోని, ముచ్కూర్ లింగా పూర్ గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ఎంపీడీవో సంతోష్ కుమార్ తో కలిసి హాజరయ్యారు.రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరడం జరిగిందని అన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ, ప్రభుత్వం పారదర్శకంగా ఇంటి నిర్మాణ దారులకు డబ్బులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.పథకంలో ఎలాంటి మధ్యవ ర్తులు లేకుండా లబ్దిదారులకు డబ్బులు ఇవ్వడంతో పేదలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకున్న వారి కళ్ళల్లో ఆనందం ఈ పథకం నింపిందని చెప్పారు.మరింత మంది ఇండ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సయ్యద్ జావేద్ అలీ,ఏపీవో నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు రాకేష్, ప్రశాంత్, మండల అధ్యక్షులు స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్ది అవినాష్, జిల్లా డీసీసీ కార్యదర్శి కుంట రమేష్, ఉపాధ్యక్షుడు సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, కోరాడి లింబాద్రి, రాజు, కృష్ణ గౌడ్, తెడ్డు అశోక్, మురారి, గ్రామ లీడర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో 32 ఫిర్యాదులను స్వీకరించిన సీ పి .సాయి చైతన్య

**సూర్య ఇందూరు:**

నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిష నర్ పి.సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం



పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,వాటి పరిష్కారానికి సూచనలు చేశా రు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం పోలీస్ శాఖ ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని అన్నారు.వివిధ ఫిర్యాదు లకు సంబంధించిన (32) ఫిర్యాదు లను స్వీకరించారు.

# నెట్ బాల్ లో రెండవ స్థానం కైవసం

**సూర్య రెంజల్**



మండలంలోని తాడి బిలోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్ బాల్ లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు వ్యాయామ ఉపాధ్యా యుడు కుమార్ తెలిపారు. సోమవారం అభ్యాస ద స్కూల్ ఫౌండర్ చిన్న శ్రీనివాస్ జ్ఞాపకార్థం రెండవ వార్షికోత్సవ ప్రతి సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ సారంగాపూర్ పాఠశాలలో క్రీడలను నిర్వహించగా నెట్బాల్లో తాడిబిలోలి విద్యార్థులు రెండవ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో వారికి ప్రశంస పత్రాలతో పాటు రెండు వేల నగదు అందజేశారు. విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ అభినందించారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# సెల్ టవర్ నిర్మించారాదని అడ్డుకున్న కాలనీవాసులు

**సూర్యకామారెడ్డి టౌన్.**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ 24వ వార్డులో గల వోడాఫోన్ టవర్ నిర్మించరాదని కాలనీవాసులు అడ్డుకున్నారు గత వారం రోజుల నుండి మున్సిపల్ అధికారులకు కంప్లైంట్ ఇచ్చిన గాని స్పందన లేదని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు, వందల ఇండ్లు ఉన్న కాలనీలో చిన్న పిల్లలు ఎందరో ఉన్నారని రేడియేషన్ వస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు , ఏకే గార్డెన్ ఎదురుగా ఉన్నటువంటి కాలనీలో చాలా సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పటికే రోగాల బారిన పడుతున్నామని ఇలాంటి టవర్ నిర్మిస్తే రేడియేషన్ తో మా పిల్లల భవిష్యత్తు ఇబ్బందుల పాలవుతామని ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్పంచ్ బరిలో మైనార్టీ మహిళా నేత

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ లో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బిక్కనూర్ సర్పంచ్ స్థానానికి సీనియర్ మహిళ మైనార్టీ నేత షబానా బేగం పోటీ చేయనున్నట్లు సమాచారం. గత ఎంపీటీసీ ఎన్నికల్లో ఒకటో వార్డు నుండి పోటీ చేసిన షబానా బేగం ఇండిపెండెంట్ గా పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. షబానా బేగం భర్త మహమ్మద్ అబ్దుల్ సలాం చేస్తున్న సామాజిక సేవలు తనను గెలిపిస్తాయని, బీసీ వర్గాలతో పాటు, ఎస్సీ, మైనారిటీ ఇతర వర్గాల వారు తనకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు, తనకు అవకాశం కల్పిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, తాను పార్టీలకు అతీతంగా పోటీ చేస్తున్నట్లు, పట్టణ ప్రజలు తనపై నమ్మకంతో ఒకసారి అవకాశం కల్పిస్తే పట్టణ రూపురేఖలను మారుస్తానని ఆమె చెప్పారు. కాగా గత ఎంపీటీసీ ఎన్నికల్లో కొద్ది మెజార్టీతో ఓడిపోవడంతో ఆమెకు సానుభూతి కలిసొచ్చే అంశం. అలాగే పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు.

# రైతులకు రైతు భరోసా చెల్లించి ఎన్నికలు నిర్వహించాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం కింద అందించే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో వెంటనే జమచేసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతు భరోసా కాకుండా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని, మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమే అయినా కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇందిరమ్మ చీరలను అందించడం ఎంతవ రకు సబబు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను ప్రతి మహిళకు అందించాలని, రైతులకు రైతు భరోసా డబ్బులను అందజే యాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ వేడుక అట్టహాసం

**సూర్య బాన్సువాడ రూరల్**

మహిళలే జగతికి జీవన జ్యోతి అలయన వెలసిన ఆ దేవుని రీతి పాటతో కార్యక్రమ ప్రారంభం. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో సోమవారం నిర్వహించిన ఇందిర మ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా సాగింది.మహిళల పట్ల గౌరవాభిమానాల ప్రతీకగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ సురేష్ శెట్కర్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, , ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నా రు. కార్య క్రమం ప్రారంభానికి ముందు ఆతిథు లు మహిళామణులకు ఉద్దేశించి ఆలయన వెలసిన ఆ దేవుని రీతి ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి"అనే శ్లోకం పాటను వినిపించి వేడుకకు



ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను చేకూర్చారు.కోటి మందికి కోటి చీరలు – ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "కోటి మందికి కోటి చీరలు" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలకు 48 వేల చీరలను పంపిణీ చేస్తున్నట్టు అతిథులు తెలిపారు. ప్రతి మహిళకు సాంప్రదాయ విలువలతో కూడిన చీరలను అందిం చడం ద్వారా మహిళా గౌరవానికి ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత , సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. సంక్షేమ–స్వయం సమృద్ధి పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. స్వయం సహాయ సంఘాలకు రుణాలు, శిక్షణ లు, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందుండి వ్యవహరిస్తోంద ని, మహిళలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములని అతిథులు అభిప్రాయ పడ్డారు.

**చీరల పంపిణీ - భోజన విందు.**

ఆతిథులు మహిళలకు బొట్టు పెట్టి చీరలు, సారెలు అందజే శారు. అనంతరం మహిళల ందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయ కులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు పార్టీలు తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయి

**- తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక దళ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**

**సూర్య ఇందూరు.**

కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు పార్టీలు తెలంగాణకు తీవ్రమైన ద్రోహం చేశాయని,తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ... విద్య వైద్యం ఉపాధి వంటి కీలక వ్యవస్థలు రెండు పార్టీల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికీ కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి,28 లక్షల వృత్తి నైపుణ్య శిక్షణలు పూర్తి చేయాలి,ఇందుకు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందని,రాష్ట్రీయ లోక్ దళ్ యువతను రాజకీయాల్లోకి రాబోయేలా




ప్రోత్సహిస్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఈ వర్గాలకు అధిక శాతం సీట్లు కేటాయించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తమ పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను ప్రభుత్వం దారి మళ్ళించడాన్ని తీవ్రమైన అన్యాయంగా అభివర్ణిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పు కూడా పొందలేని దశకు చేరడం రేవంత్ రెడ్డి అసమర్థ పరిపాలన కారణమే అని విమర్శించారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నది ఆర్ ఎల్ డి డిమాండ్ అని తెలిపారు.ఎన్నికల సమయంలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించిందని ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ శంకర్ బిజెపి నాయకులు గౌరప్ప యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్ దొర రిషబ్ నరసింహారావు బుల్లెట్ వెంకన్న కళాబృందం రాష్ట్ర టీఆర్ఎల్ డి నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న citu జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి టౌన్.**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 3న జరిగే సిఐటియు మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చంద్రశేఖర్ పిలుపుని చ్చారు ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని రానున్న కాలంలో జరిగే ఉద్యమ రూపాన్ని నిర్మించుకునేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను , కాంట్రా క్టు ఉద్యోగులను రోడ్డున పడేసే చర్యలకు పాల్పడుతునాయని అన్నారు లికార్మికులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసుకొని సమ్మెలు ధర్నాలు పోరాటాలు నిరసనలు వ్యక్తం చేసే హక్కు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోర్టులను కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులు పోరాడి ప్రాణాలర్పించి తీసుకొచ్చిన పని గంటల విధానాన్ని తొలగిస్తూ దేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులను పొట్టలు కొట్టే పని బిజెపి ప్రభుత్వం చేస్తుందనిలి అందుకే ఈ విధానాలను ప్రతిఘటించే అవసరం ఉందన్నారు కాబట్టి జిల్లాలో ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షున్ని కలిసిన డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్

**సూర్య నియాం సాగర్**



కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం కలిశారు. హైదరాబాదులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఆయనను శాలువా కప్పి సన్మానించారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మల్లికార్జున్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవితో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపినట్లు ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటాని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు పొందుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న సంక్షేమ ఫలాలే కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడ తాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పేదల పక్షపాతి అని రైతు పక్షపాతి అని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టిపిసిసి అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేయాలి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్**

**- మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ, పిసిసి మహేష్ కుమార్ గౌడ్ గారి నివాసంలో,శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా పిసిసి మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణ అభివృద్ధికై తనవంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలనీ కోరారు.

## గ్రామ పంచాయతీని ముట్టడి చేసిన ఎస్సీ, కాలనీ వాసులు

**సూర్య కమ్మర్ పల్లి**



మండల కేంద్రానికి చెందిన ఎస్సీ, కాలనీవాసులు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బకెట్లు, బిందెలతో ముట్టడి చేసి నిరసన తెలిపారు. గత మూడు నెలలుగా కాలనీలో నీటి సమస్యతో ఇబ్బం దులు పడుతున్న ఏ అధికారి కూడా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్, కార్యదర్శి గంగ జమునలు మిషన్ భగీరథ ఏఈ నీ పిలిపించి నీటి ఏడ్డడిని సమస్య ను 3రోజులలో తీరుస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు ట్యాంకర్ తో నీటి సరఫరా చేయాలనీ ఎంపీడీవో సిబ్బందికి ఆదేశించారు. నీటి సమస్యను తొందరలో చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

## ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

**- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- మదన్ మోహన్ రావు**

**సూర్య నాగిరెడ్డిపేట్**



ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల ప్రజా పాలనలో సాధ్యమైందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేర్కొన్నారు. సోమవారం మండల లోని బెజుగం చెరువు తండాలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు ధరావత్ జెమిని నూతనంగా నిర్మించుకున్న ఇంటిని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద కుటుంబాలకు సొంత స్థలం, సురక్షిత నివాసం అందించే ముఖ్య లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఎంతో పకడ్బందీగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**సూర్య రెంజల్**

వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్లితే మండలంలోని సాతాపూర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంపై సుమారు 26 కుపైగా పెండింగ్ చాలాన్ ఉన్నాయని వాటిని చెల్లించాలని తెలపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. 26 చాలన్ల డబ్బులను సుమారు 4240 రూపాయలను అమౌంటును కట్టించుకొని, వాహనాన్ని తిరిగి ఇవ్వడం జరిగిందని ఎస్సై తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేక ప్రయాణించడంతో భారీ ఎత్తున చాలాన్లు విధించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.



# విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం

**-మోడల్ హైస్కూల్ ఆవరణ లో మత్తు పదార్థాలపై అవగాహన పై**

**-ఎల్లారెడ్డి ఆబ్కారి శాఖ సిఐ షాకీర్ హైమద్, మున్సిపల్ కమిషనర్ మహేష్**




**సూర్య ఎల్లారెడ్డి**

ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ప్రజలు యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో మత్తుకు బానిసలై విద్యను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆబ్కారి శాఖ సీఐ షాకీర్ హైమద్, అన్నారు సోమవారం మోడల్ స్కూల్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఆబ్కారి శాఖ సీఐ షాకీర్ హైమద్ , మున్సిపల్ కమిషనర్ మహేష్ , ఎల్లారెడ్డి ఏఎస్ ఐ దేవ గౌడ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి




మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ , ఆబ్కారి శాఖ సీఐ షాకీర్ అహ్మద్ మాట్లాడుతూ. యువత,విద్యార్థులు ,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, డగ్స్,కొకైన్ విషయంలో ప్రధాన టార్గెట్ యువతను విద్యార్థులను చేస్తున్నారని, ప్రతి విద్యార్థి డ్రగ్స్ నివారణపై అవగాహన ఉండాలని, సూచించారు. అనంతరం ఎల్లారెడ్డి,ఏ ఎస్సై, దేవా గౌడ్ మాట్లాడుతూ, ఎక్కడైనా గంజాయి కాని ఏ ఇతర డ్రగ్స్ అమ్ముతు ఉన్నా కొంటున్నా సమాచారం పోలిసులకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయగలని, వాటిని వాడడం వల్ల విచక్షణ కోల్పోయి తప్పులు చేయడం వల్ల కేసుల పాలు అవుతారని, ఆరోగ్యము చెడి పోయి శరీర అవయవాలు దెబ్బతింటాయని ,మీ కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి కనుక మత్తు పానీయాలకు దూరంగా ఉండి, డగ్స్ రహిత సమాజం కోసం యువకులు సహకరించి కోరారు, అనంతరం బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కు చెందిన యువకులు మాట్లాడుతూ దేశానికే ధర్మానికి రక్షకులుగా ఉండాలని, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ యువకులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ సార్, ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్,హైమద్ ఎల్లారెడ్డి పోలీస్ శాఖ, దేవి హాస్పిటల్ వైద్యులు, యశ్వంత్ రామచంద్ర , మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ గాంధీ , విశ్వహిందూ పరిషత్ ఎల్లారెడ్డి అధ్యక్షులు నవీన్, తులసి దాస్, వినోద్, భరత్, రాహుల్, సందీప్ బన్నీ ప్రకాష్ బజరంగ్ దళ్ కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీఠ

**-కార్యకర్తలే నా బలం ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ -బోనాలతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం**

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అన్నారు.ఆయన సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆయంలో చీరలను పంట పొలాలకు కట్టేవారని మహిళలకు ఇప్పుడు మంచి నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.మహిళల్లో సాధికారిక తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంఘాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.మండల కేంద్రంలో శాశ్వత భవనం నిర్మాణం చేపట్టడానికి 20 గుంటల భూమి కేటాయించడం





జరిగిందన్నారు.మహిళలను పురుషులతో సమానంగా పోటీపడే విధంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించి మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.మహిళా సంఘాలు వ్యాపారంలో ముందుండాలని మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.మహిళా సంఘాలకు మూడు కోట్ల రుణం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల బలంతోనే అసెంబ్లీలో గట్టిగా మాట్లాడుతున్నానన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి దశలో తీసుకపోవడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని మోతే గ్రామ సమీపంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.అక్కాచెల్లెళ్లకు చీరలు పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా నని అన్నారు.మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఏదుల్ ఆరోగ్య మిల్క్ సెంటర్ ను ప్రారంభించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు అంబేద్కర్ చౌరస్తా నుండి బోనాలతో అక్క చెల్లెలు ఘనంగా స్వాగతం పలికి శాలువ కప్పి ఘనంగా సత్కరించి పంచాయతీ కార్యాలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,మాజీ జెడ్పిటి శ్రీలత సంతోష్ రెడ్డి,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, తహసిల్దార్ సురేష్,ఎంపీడీవో నరేష్,ఏపిఎం వినోద్,ఈవో శ్రావణ్ కుమార్,జిల్లా నాయకులు ఖాసిఫ్,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోకుల్ సాయిరాం, వాహబ్,తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి, వంజరి ఎల్లమ్మయ్య,సాయికుమార్,దూరిశెట్టి అశోక్, మనిగిరి నాగరాజు,నగేష్,సుప్పాల రాజు,అట్టెం శ్రీనివాస్,రామ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా సంఘ సభ్యురాలు,శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకునాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నాణ్య మైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంఅని జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించిన ఎంపి సురేష్ షెట్కార్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో సోమవారం కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) ను ఎంపి సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, అగ్రో ఇండస్ట్రీ కాసుల బాలరాజు, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం రూ. 1 కోటి 43 లక్షల వ్యయంతో ఈ ఆధునిక PHC నిర్మించబడిందని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ PHC నీ నిర్మించుకోవడం జరిగిందని, అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సేవలు, సాధారణ చికిత్సలు, ప్రయోగశాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్య రంగం బలోపేతం దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ఈ PHC ద్వారా స్థానికులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ బిడ్డలు అనారోగ్యంబారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే తల్లులదే ముఖ్యపాత్ర అని అన్నారు.పరిశుభ్రమైన పరిసరాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని, ముఖ్యంగా గర్భవతిగా ఉన్నప్పుడు పౌష్టికాహారాన్ని అందించాలని, అలాగే పుట్టగానే ముర్రుపాలు తాగించాలని, రోగాలబారిన పడి ఆసుపత్రిలో వేలకు వేలు డబ్బు ఖర్చు పెట్టేబదులు రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లులు మీ చల్లని దీవెనలతో బిడ్డలు రోగలబారిన పడకుండా కాపాడుకోవాలని హితువు పలికారు .ప్రారంభోత్సవ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, dmho విద్య, జిల్లా అధికారులు, వైద్య పరంగా సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలి

**-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులకు మంత్రుల సూచన**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

సచివాలయం నుండి సోమవారం సాయంత్రం మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ తదితరుల తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం నియోజక వర్గాల వారిగా వడ్డీ లేని రుణాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రతి నియోజక వర్గంలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి నియోజక వర్గాల వారీగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు సూచించారు.జిల్లాలోని నియోజక వర్గాలలో మంగళవారం రోజున స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డీఆర్డీవో సురేందర్, డీపీవో పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**

సోమవారం స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ లో జరుగుతున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగ ఎగ్జిబిట్లను అభినందించారు. కామారెడ్డి జిల్లాలో అట్టహాసంగా 550 ప్రాజెక్టులు, ఇన్స్పైర్లో 91 ప్రాజెక్టులు పాల్గొనడం పిల్లల్లో ఉన్న శాస్త్రీయ దృక్పథానికి నిదర్శనమని తెలుపుతూ, ప్రతి విద్యార్థి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# సీఐటీయు జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 3న జరిగే సిఐటియు మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని రానున్న కాలంలో జరిగే ఉద్యమ రూపాన్ని నిర్మించుకునేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను , కాంట్రాక్టు ఉద్యోగులను రోడ్డున పడేసే చర్యలకు పాల్పడుతునాయని అన్నారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసుకొని సమ్మెలు ధర్నాలు పోరాటాలు నిరసనలు వ్యక్తం చేసే హక్కు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్లలను కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులు పోరాడి ప్రాణాలర్పించి తీసుకొచ్చిన పని గంటల విధానాన్ని తొలగించడం దారుణమన్నారు. దేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులను పొట్టలు కొట్టే పని బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. అందుకే ఈ విధానాలను ప్రతిఘటించే అవసరం ఉందన్నారు. జిల్లాలో ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లపై అవగాహన

**సూర్య- బిక్కనూర్**

కుటుంబ నియంత్రణ కార్యక్ర మంలో భాగంగా పురుషులకు నిర్వహించే వేసెక్టమీ ఆపరేషన్ పై సోమవారం మండల వైద్యాధికారి దివ్య ఆదేశాల మేరకు మండ లంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల వల్ల ఆడవారికి భవిష్యత్తులో వివిధ రకాల వ్యాధులు వస్తాయని, పురుష లకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు తలెత్తయని అవగాహన కల్పించారు.